జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 26-7-2025 www.prajajyothinews.com పేజీలు : 8



నల్లగొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రూ పొందించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో గతంలో ఉన్న మార్గదర్శకాలను తొలగించి నూతన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. శుక్రవారం ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో 234ను జారీ చేసింది. దీంతో వ్యవసాయశాఖ అధికారులు నూతన మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవసాయ యాంత్రీకరణకు సన్నాహాలు ప్రారంభించారు. గతంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికీ ఈ పథకాన్ని కొనసాగి స్తూ నిర్ణయం తీసకుంది. ఈ పథకం అమలు కోసం రూ.6.18కోట్ల ను కేటాయించింది. అందులో నల్లగొండ జిల్లాకు రూ.3.14కోట్లు, సూర్యాపేట జిల్లాకు రూ.1.84కోట్లు, యాదాద్రి జిల్లాకు రూ.1.24 కోట్లు కేటాయించారు. కేంద్ర ప్రభుత్వం 60శాతం నిధులను, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులను ఈ పథకానికి కేటాయిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ ఇవ్వనుండగా, జనరల్ కేటగిరీ రైతులకు 40శాతం సబ్సిడీ వర్తించనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పథ కం అమలు ఆలస్యం కావడంతో బడ్జెట్ కేటాయింపులు చేయలేకపోయారు. దీంతో 2025- 26 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకాన్ని వానాకా లం నుంచి యాసంగి వరకు పూర్తిస్థాయిలో అమలు చేయనున్నారు.



## వ్యవసాయ యాంత్రీకరణకు
# ప్రణాళిక సిద్ధం

**నూతన మార్గదర్శకాలు విడుదలచేసిన ప్రభుత్వం**

# అంతర్ రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగల అరెస్ట్

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్
- ముగ్గురు నిందితుల అరెస్ట్ 8కేసులలో 20 మోటార్ సైకిళ్ళు - రూ.25లక్షల విలువ కలిగిన వాహనాలు స్వాధీనం
- హాలియా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

**హాలియా,జూలై25(ప్రజా జ్యోతి) :**
హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ద్విచక్ర వాహన దొంగతనాలపై జరిపిన దర్యాప్తులో పోలీసులు 8 కేసుల్లో మొత్తం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వేరు వేరు కేసుల్లో 20 మోటార్ సైకిళ్ల ఆస్తి విలువ రూ.25 లక్షల స్వాధీనం చేసుకున్నట్లు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 జూన్ 19న హాలియా బస్ స్టాండ్ వద్ద ఓ వ్యక్తి తన బజాజ్ ప్లాటినం బైకును పార్క్ చేసి వెళ్లగా అదే సమయంలో గుర్తుతెలియని వ్యక్తి అట్టి బైక్ ను దొంగిలించిన విషయంపై హాలియా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణలో భాగంగా శుక్రవారం ఎస్ఐ హాలియ ప్రశాంత్ ,సిబ్బంది శుక్రవారం 2025 జూలై 24న అలీనగర్ చెక్ పోస్ట్ వద్ద అనుమానాస్పదంగా సరైన వాహన పత్రాలు లేకుండా తిరుగుతున్న మహమ్మద్ జానీ ని అదుపులోకి తీసుకొని విచారించగా పైన తెల్పిన బైక్ దొంగతనంతో పాటు ఆతను మరో 6 బైక్ దొంగతనాలు హాలియా, నిడమానూర్, హైదరాబాద్



లోని ఆదిబట్ల ప్రాంతాల్లో ఆర్టీసీ బస్ స్టాండ్లలో పార్క్ చేసిన బైకులను లక్ష్యంగా చేసుకుని నఖిలి తాళం చెవి ఉపయోగించి దొంగతనాలు చేసినట్టు ఒప్పుకున్నాడు. దీంతో అతని నుంచి 6బైక్ లు స్వాధీన పరుచుకొని ఆ నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచి, జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించారు.

మిగతా 8లో...



# సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకి అవగాహన కల్పించాలి

- పదవ తరగతి భవిష్యత్ కి మొదటి మెట్టు
- విద్యార్థులు తెలుగు భాష లో పట్టు సాధించాలి
- భూ భారతి అర్జీలను క్షేత్ర స్థాయి లో పరిశీలన ద్వారా పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

మిగతా 7లో...

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- నూతన రేషన్ కార్డుల పంపిణీలో ఏఎంసి చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్**

**నడిగూడెం, జులై 25, ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో ప్రతి పేదవాడికి మూడు పూటలా అన్నం పెట్టడమే లక్ష్యంగా అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూర్ తిరుపతమ్మ సుదీర్ అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో జిల్లా సివిల్ సప్లై అధికారి వి.మోహన్ బాబుతో కలిసి నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇప్పటికే రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుందని,రేషన్ కార్డులు లేని నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని లక్ష్యంతో రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు మంజూరుచేసి పంపిణీ చేస్తుందన్నారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నలమా ద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్రంలో సన్న బియ్యం,నూతన రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారని తెలిపారు.కోదాడ శాసనసభ్యురాలు నియోజకవర్గంను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేస్తూ కోదాడను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అని తెలిపారు.ఉత్తమ్ దంపతులు సహకారంతో కోదాడ నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే కోదాడ ప్రథమ స్థానంలో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ సివిల్ సప్లై అధికారి యం. శ్రీనివాస్ రెడ్డి,ఆర్డిఓ



సూర్యనారాయణ తహసిల్దార్ వి. సరిత, సివిల్ సప్లై డిటి రామిరెడ్డి, కేఆర్సి పురం పిఏసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూత్కూరి వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్,రేపాల పురుషోత్తం,కాంగ్రెస్ పార్టీ నాయకులు మొక్కా బిక్షపతి,పల్లా వెంకట్ రెడ్డి,పాతకోట్ల నాగేశ్వరరావు,గుజ్జా అంజి, వేల్పుల సోమయ్య,బొడ్డు గోవర్ధన్,సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ,రైతు కూలీ సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు,ప్రజా ప్రతినిదులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నూతన రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సిపిఎం నడిగూడెం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ**



**నడిగూడెం, జులై 25,ప్రజాజ్యోతి:** రేపు 26 వ తారీకు శనివారము రోజున నడిగూడెం మండల కేంద్రంలో ట శ్రీకొల్లు కోటయ్య మెమోరియల్ ఫంక్షన్ హాల్ ఊలో నడిగూడెం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం కార్యకర్తలకు, సానుభూతిపరుల కు వివిధ ప్రజా సంఘాల నాయకులకు సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈరోజు నడిగూడెం మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసులో బెల్లంకొండ సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ దేశ రాజకీయ పరిస్థితులు రాష్ట్ర రాజకీయ పరిస్థితులు కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏ విధంగా చైతన్యపరచాలని ఈ రాజకీయ శిక్షణ తరగతులలో వివరంగా వివరించనున్నట్టు ఆయన తెలియజేశారు ఈ శిక్షణా తరగతులు రేపు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయి. ఈ శిక్షణా తరగతులకు కామ్రేడ్ మల్లు లక్ష్మి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు, కామ్రేడ్ మల్లు నాగ రెడ్డి జిల్లా కార్యదర్శి, కామ్రేడ్ నెమ్మది వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు,కామ్రేడ్ కొలిశెట్టి యాదగిరి రావు రాష్ట్ర కమిటీ సభ్యులు, కామ్రేడ్ ములకలపల్లి రాములు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాజరవుతున్నారు కావున మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు గ్రామాల్లో ఉన్న పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజా సంఘాల బాధ్యులు హాజరవుతారని ఆయన అన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయం జెండా ఎగరవేయాలి




**నాంపల్లి,జులై,25(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని నక్క సునంద ఫంక్షన్ హాల్లో శుక్రవారం స్థానిక సంస్థల మండల స్థాయి కార్యశాల మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస రెడ్డి ,సంస్థాగత ఎన్నికల ప్రభారీ సోమ నర్సింహా హాజరై మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థులు ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామములో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు బూత్ అధ్యక్షులు ప్రతి ఒక్కరూ స్థానిక ఎలక్షన్లో ప్రతి గ్రామంలో ఎంపీటీసీ స్థానాలు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలను, నాయకులకు కోరారు.భారత ప్రభుత్వం గత 11 సంవత్సరాల నుంచి దేశం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి తెలియపరచాలని కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలకు అన్యాయం చేసిందని, గత ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేస్తున్న ఈ యొక్క పాలకులను బుద్ధి చెప్పేలాగా ప్రజలు అందరూ ఈసారి స్థానిక ఎలక్షన్లు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మండల ప్రజలను కోరారు.గ్రామ పంచాయతీల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతో జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, మంటిపల్లి శ్రీశైలం, దూదిమెట్ల సత్యం, కాంతరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మహేష్ గౌడ్, బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, హరికుమార్, మునగాల శ్రీశైలం, శ్రీనివాస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గాజుల మహేందర్

**తుంగతుర్తి, జులై 25,(ప్రజా జ్యోతి):**



తుంగతుర్తి మండలానికి చెందిన గాజుల మహేందర్ ను మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ చేతుల మీదుగా శుక్రవారం నియామక పత్రం అందు కున్నారు. వేములవాడలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన ఎన్నుకు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన కాపు నాయకులకు, సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దోమల నియంత్రణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

**నందికొండ కమిషనర్ గురులింగం**

**నాగార్జునసాగర్ జులై 25 (ప్రజా జ్యోతి)**



అనేక రకాల వ్యాధులకు కారణమైన దోమల నియంత్రణ,నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని నందికొండ మున్సిపల్ కమిషనర్ గురులింగం అన్నారు శుక్రవారం మున్సిపాలిటీలో దోమల నివారణ పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ గురులింగం,ఈ సందర్భంగా కమిషనర్ ఆదేశాల మేరకు మేరకు మున్సిపల్ అధికారులు పర్యావరణ ఇంజనీర్ బాలాజీ ఆధ్వర్యంలో గడపగడపకు తిరిగి దోమలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు ఇంటి పరిసరాలలో దోమలు పెరగకుండా ఎక్కడా నీటి నిల్వ లేకుండా చేసుకోవాలని పాత టైర్లు,పాత కూలర్లు,ప్లాస్టిక్ డబ్బాలు, టెంకాయ బొచ్చలలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని సాయంత్రం ఆరు తర్వాత ఇంటి ఆవరణలో కిటికీలు తలుపులు మూసుకోవాలి మలేరియా,చికున్ గున్యా,డెంగీ వంటి వ్యాధులు ప్రధానంగా దోమల వల్లనే వ్యాపిస్తాయని,దోమలను నివారించడం ద్వారా ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని ముఖ్యంగా,నీటి తొట్టెలు కొబ్బరి చిప్పలు వాడిపడేసిన ప్లాస్టిక్ వస్తువులు నీళ్ల డ్రమ్ములు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలి ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని వారన్నారు పరిసరాలను ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని డ్రైగా ఉంచుకోవడం వల్ల దోమలను అధిక శాతం నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు సంధ్య,రమేష్,వెంకట్ రెడ్డి,పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మణ్,నాగ భాస్కర్ పాల్గొన్నారు.

## విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి : సీపీఎం

**భూదాన్ పోచంపల్లి, జులై 25 (ప్రజాజ్యోతి)** సిపిఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ భూదాన్ పోచంపల్లి మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ అన్నారు. శుక్రవారం రోజున విస్తృత స్థాయి సమావేశ ఆహ్వాన పత్రికలను సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెస్ గార్డెన్ లో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్న జిల్లా విస్తృత సమావేశానికి మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శిలు సిపిఎం సీనియర్ నాయకులు హాజరు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల మధు బుగ్గ లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# టీబీని నయం చేసే బాధ్యత మాది

## జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



నాగార్జునసాగర్ జులై 25 (ప్రజా జ్యోతి)
టీబీ వ్యాధి సోకినట్లయితే నయం చేసే బాధ్యత మాది అని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం నాడు నాగార్జునసాగర్ లోని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ను,బస్తీ దవఖానను ఆయన సందర్శించారు.బస్తీ దవఖాన పరిధిలో ట్రీట్మెంట్ పొందుతున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం దత్తత తీసుకున్న పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు.టిబి ఒకరి నుండి మరొకరికి సోకకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా సాగర్లో అర్బన్ సెంటర్,బస్తీ దవఖానాలను సందర్శించానని తెలిపారు.టీబీ సోకిన వారికి నయం చేసే బాధ్యతను వైద్య ఆరోగ్య శాఖ తీసుకుంటుందని అయితే తాము అందజేస్తే మందులను పూర్తి కోర్సును వాడాల్సి ఉంటుందన్నారు. డయాబెటిక్, హైపర్ టెన్షన్,గతంలో టీబీ మందులు వాడిన వారు,గతంలో కరోనా వచ్చినవారు,పొగ తాగే వారు,60 సంవత్సరాలు నిండిన వారు,చిన్నారులకు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని వీరికి టిబి సోకే అవకాశం ఉందన్నారు. వీరికి టిబి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.వీరికి తెమడ పరీక్ష ద్వారా గాని ఎక్సరే ద్వారా గాని పరీక్షలు నిర్వహించి పాజిటివ్ ఉన్నట్లయితే వెంటనే చికిత్సను అందజేస్తామన్నారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా 13 ఆర్ బి ఎస్ కే వాహనాలు,మూడు 102 వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. టీబీ సోకిన వారికి పూర్తిగా ఉచిత పరీక్షలు,ఉచిత చికిత్స అందజేస్తున్నామన్నారు.దాంతోపాటు ఎన్జీవోల సహకారంతో పోషక విలువలు పెంచే విధంగా న్యూట్రిషన్ కిట్స్ ను కూడా అందజేస్తూ దానితోపాటు పోషణ యోజన కింద నెలకు వెయ్యి రూపాయల చొప్పున అందజేస్తున్నామన్నారు.టీ బీ అనేది కరోనా ఎలా సోకుతుందో అదే విధంగానే సోకుతుంది కాబట్టి టీబీ ఉన్నవారు జన సమూహం లోకి వెళ్ళినప్పుడు,ఇంటి సభ్యులతో ఉన్నప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించారు. టీబీ అనేది చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని భయాందోళనకు గురి కావలసిన అవసరం లేదన్నారు.ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకొని టీబీ రహిత నల్గొండ జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అర్బన్ సెంటర్, బస్తీ దవఖాన సిబ్బంది గంగాబాయి, ఝాన్సీ, లింగయ్య,తిరుమల చారి,బాలరాజు తదితరులు ఉన్నారు.

# దీర్ఘకాలిక విద్యుత్ సమస్యల తక్షణ పరిష్కారం కోసమే ప్రత్యేక కోర్ట్

**- ఫిర్యాదు చేసిన 20రోజుల్లో పరిష్కారం - సి జి ఎం రామాంజీ నాయక్**

**- పెద్ద ఎత్తున హాజరైన వినియోగధారులు**

మిర్యాలగూడ, జులై 25,(ప్రజాజ్యోతి):
విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసమే ఫిర్యాదులు స్వీకరించి ఎందుకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసినట్లు ప్రత్యేక కోర్టు సిజిఎం,మెంబర్ ఫైనాన్స్ సి.జి.ఆర్.ఎఫ్ -వన్ ఎస్.రామాంజీ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మిర్యాలగూడ విద్యుత్ డి ఇ ఎం. శ్రీనివాసాచారి, కొనగళ్ల వెంకట్ ఎన్.కె.కె. ఇండిపెండెంట్ మెంబర్ కన్జ్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం-వన్ ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ విద్యుత్ కోర్టు కు దీర్ఘకాలి కంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలున్న వినియోగదారులు ముఖ్యంగా రైతులు, రైస్ మిల్ వ్యాపారులు, గృహ వినియోగదారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తమ సమస్యలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా రామాంజీ నాయక్ మాట్లాడుతూ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు 13 జిల్లాలకు ఒకటి చొప్పున ప్రత్యేక వినియోగదారుల కోర్టు ఉన్నదని తెలిపారు. వినియోగదా రులు తమ సమస్యలపై ఈ కోర్టును ఆశ్రయించినట్లయితే వారి ఫిర్యాదులపై ఐదు రోజుల్లోనే పరిష్కారం చేసేలా ప్రయత్నం జరుగుతుందన్నారు. అప్పటికి సమస్య పరిష్కారం కానీ ఎడల ఫిర్యాదుదారున్ని, సంబంధిత అధికారిని స్వయంగా పిలిచి పొరపాటు ఎక్కడ ఉందో అనే విషయంపై విచారణ చేపడతామని తెలిపారు. 20 రోజుల్లో సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందన్నారు. ఒకవేళ సంబంధిత అధికారిది సమస్య పరిష్కరించడంలో పొరపాటు అని తేలితే ఎస్ ఓ పి స్టాండర్డ్ ప్రకారం సదరు విద్యుత్ ఉద్యోగికి జరిమానా విధించి,ఆ పరిహారాన్నివినియోగదారుడి కరెంట్ బిల్లులో సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. కొనగళ్ళ వెంకట్



మాట్లాడుతూ విద్యుత్ రంగంలో ప్రధానంగా వినియోగదారులకు అవగాహన లోపం ఉందని అన్నారు. ఏ సమస్య వచ్చినా సమీపంలోనే లైన్మెన్ కు, ఏ ఇ లకు చెబితే సమస్య తీరుతుంది అన్న అపోహలో ఉన్నారని అన్నారు. కానీ ప్రతి విద్యుత్ కార్యాలయంలో కన్జ్యూమర్ సర్వీస్ సెంటర్ ఉంటుందని అందులో ఫిర్యాదు చేస్తే సమస్య ఏదైనా కిందిస్థాయి సిబ్బంది నుండి సిఎండి వరకు తెలుస్తుందని, సమస్య పరిష్కారానికి మార్గం సులువు అయితుందని అన్నారు. లేదా ఆన్లైన్లో కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారులకు ఈ విషయంపై అవగాహన కల్పించేందుకే మిర్యాలగూడలో ప్రత్యేక కోర్టు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసిన తర్వాత కూడా సమస్య పరిష్కారం కాకపోతే వినియోగదారుడు నష్టపరిహారం పొందే అవకాశం కూడా ఉందన్నారు. ఈ విషయంపై ప్రజలు అవగాహన పెంచుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో ఏ.డి.ఈ లు తిరుపతయ్య,కోడి రెక్క రవికుమార్, అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు రవీందర్ రెడ్డి. ఏఈలు రవీందర్ రెడ్డి, బాలు, శ్రీనివాస్, అమర్ సింగ్, శరత్ కుమార్, మణిదీప్, మహేష్, నాగరాజ్, హబీబ్,పాండురంగ తోట వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, ఉపేందర్, శ్రీనివాస్, షఫీ. సబ్ ఇంజినీర్ నవీన్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు

## హాజరైన ఎమ్మెల్యే వేముల దంపతులు



**చిట్యాల జులై 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాలలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ముఖ్య అతిథులుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప హాజరయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, అర్చకులు, డైరెక్టర్లు వారికి ముందుగా ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వాసుదేవ శర్మ ఎమ్మెల్యే దంపతులకు సన్మానించి ఆశీర్వచనం అందించారు. అమ్మవారు శాకంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలు రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. మహిళా భక్తులు విచ్చేసి అమ్మవారికి వడి బియ్యం పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడు తూ... శ్రావణ మాసం ఉత్సవాలను ఘనంగా ప్రారంభించడం పట్ల ఆలయ కమిటీ చైర్మన్ మారుగోని ఆంజనేయులు గౌడ్ ఇతర డైరెక్టర్లను అభినందించారు. పాలకవర్గం చురుకుగా ఆలయ కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, తేరటుపల్లి హనుమంతు, బొబ్బల పాండు రెడ్డి, పందిరి శ్రీనివాసులు, పందిరి రమేష్ బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్, పులిగిల్ల కోటయ్య, పంతంగి వెంకన్న, పాటి దివాకర్ రెడ్డి, జిగిని భిక్షం రెడ్డి, గురిజ జంగయ్య, దేశపాక రాజేష్, పాల శివ, కుక్కల మోహన్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు భారీగా జలకళ

## 578.30 అడుగులకు చేరుకున్న నీటిమట్టం

నాగార్జునసాగర్ జులై 25 (ప్రజాజ్యోతి)



నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 578.30 అడుగులకు చేరింది.పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతం 278.1082 టీఎంసీలకు చేరింది.ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 1,20,773 క్యూసెక్కులు వస్తోంది.6598 క్యూసెక్కుల నీటిని మంచి నీటి అవసరాలకు విడుదల చేస్తున్నారు.శుక్రవారం సాయంత్రానికి నీరువిడుదలవుతుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం:312.0450, టిఎంసీ లు,ప్రస్తుతం నీటి సామర్థ్యం,279.2578,టిఎంసి లుగా ఉంది,శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు కొనసాగుతుంది శు క్రవారం సాయంత్రానికి ప్రాజెక్టు నీటిమట్టం,882.80,అడుగులుగా ఉంది,పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.8070,ప్రస్తుత నీటి సామర్థ్యం 203.4290,టీఎంసీలు గా ఉంది,ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్ ఫ్లో 1,03,730, కొనసాగుతుంది,విద్యుత్ ఉత్పత్తి ద్వారా,66,505,క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జునసాగర్ కు విడుదల చేస్తున్నారు,ఇందులో రైట్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా 31,190,లెఫ్ట్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా 35,315,క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది,ఇదే విధంగా వరద నీరు కొనసాగితే నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు త్వరలోనే విడుదల చేయనున్నారు.

# గ్రంథాలయాలు పఠన శక్తిని పెంపొందిస్తాయి..!

**- ఎంఇఓ లావురి బాలు**



**మిర్యాలగూడ, జులై 25,(ప్రజాజ్యోతి):** గ్రంథాలయాలు విద్యార్థులలో పఠన శక్తిని పెంపొందిస్తాయని మిర్యాలగూడ విద్యాధికారి లావురి బాలు నాయక్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి ఉన్నత పాఠశాల, ఆలగడప,ఉట్లపల్లి, యాదగిరిపల్లి కాంప్లెక్స్ పరిధిలోనిఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రంథాలయం యొక్క నిర్వహణ ఆవశ్యకతను ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. గ్రంథాలయం లోని పుస్తకాలు చదవడం వలన విజ్ఞానాన్ని,మనో వికాసాన్ని పెంచుతాయన్నారు. విద్యార్థులు కథల పుస్తకాలు ఇష్టంగా చదువుతారని కావున ప్రతి పాఠశాలలో గ్రంథాలయ పీరియడ్ ను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాలు ఇవ్వడం జరిగిందని,కావున వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊట్లపల్లి, ఆలగడప కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్, శ్రీనివాస్ రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి : ఎంఈఓ చత్రునాయక్



**గరిడేపల్లి,జులై 25,(ప్రజా జ్యోతి):** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మండల విద్యాధికారి చత్రునాయక్ కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని కొత్తగూడెం, రంగాపురం ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగస్టు 15 వరకు అందరూ విద్యార్థులకు చదవడం రాయడం గణితంలో చత్రు విధ ప్రక్రియలు అందరికీ వచ్చే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు మన సూచించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును ఆయన పరిశీలించారు. విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను ఉపాధ్యాయులు అందించాలని ఆయన సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు మాన్యమైన భోజనాన్ని అందించాలని ఆయన ఆదేశించారు. మొదట పాఠశాలల్లో ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు పట్టికలను ఆయన పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా పాఠశాలలో బేస్ లైన్ టెస్ట్ పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్ లక్ష్మయ్య, జి వెంకటరెడ్డి ఉపాధ్యాయులు సిహెచ్ రాజశేఖర్, సీఆర్ పి రాతికింది రామకృష్ణ, విద్యార్థులు మధ్యాహ్న భోజన ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1న మిర్యాలగూడలో చేయూత పెన్షన్ దారులు జిల్లా మహాసభ

**- ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ**



**మిర్యాలగూడ, జులై 25,(ప్రజాజ్యోతి):** పెన్షన్ దారుల సమస్యలు ప్రభుత్వానికి తెలిసేలా ఆగస్టు 1న మిర్యాలగూడ లో పెద్ద ఎత్తున పెన్షన్ దారుల జిల్లా మహాసభను నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్య సమాజ్ మందిరంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘాల శంబయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదిగల కోసమే ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏర్పడినప్పటికీ అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 4 వేల నుండి 6 వేల వరకు, వృద్ధులు,వితంతువులు ఒంటరి మహిళలు, నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయూత పెన్షన్లు రెండువేల నుండి 4 వేలకు పెంచాలని, కండరాల క్షీణత కలిగిన వారికి 15,000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఆగస్టు 13న, హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేయడం కోసం ముందస్తుగా మిర్యాలగూడలో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా వికలాంగులు, పెన్షన్ దారులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త జానకిరామయ్య చౌదరి, సీనియర్ నాయకుడు దైదసత్యం మాదిగ, ఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకుడు నూక పంగ మోహన్, దైదశ్రీను, వీహెచ్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి హైమత్ ఖాన్, పాల్వాయి సుధాకర్, మదన్ నాయక్, రాచూరి సైదులు, పుట్టల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంధమల్లలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం

**తుర్కపల్లి మండలం, జులై 25(ప్రజా జ్యోతి)**



స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండలం గంధమల గ్రామాన్ని శుక్రవారం కేంద్ర బృందం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో తడి, పొడి చెత్త నిర్వాహన తీరుపై స్వయంగా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ, మొక్కల సంరక్షణకు తీసుకుంటున్న శ్రద్ధ, వ్యక్తిగత మరుగుదొడ్ల పరిస్థితి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం నిర్వహణ, కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బృందం అధికారి జుబేదా బేగం ,ఎంపీటీ డి. వెంకటేశ్వర్లు, ఏపీవో ఎర్ర నారాయణ, పంచాయతీ కార్యదర్శులు నవీన్ ,సందీప్ రెడ్డి, మహమ్మద్ అల్తాఫ్ ,రామ్ నాయక్, పద్మజ, జ్యోతి ,ఎస్బిఎం జిల్లా కోఆర్డినేటర్ నాగబాబు ,సాంకేతిక సహాయకులు భాస్కర్, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రజాజ్యోతి విలేఖరి వీరేశంను పరామర్శించిన సిపిఐ నేతలు

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం, జులై 25, (ప్రజాజ్యోతి) :** మునుగోడు నియోజకవర్గం ప్రజాజ్యోతి పత్రిక ఇంచార్జ్ సిలివేరు వీరేశం తండ్రి మరణించడంతో అతన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లు శుక్రవారం పరామర్శించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిలివేరు వీరేశం తండ్రి చిలువేరు నరసింహ (88) గత శనివారం అనారోగ్యంతో మరణించారు. దీనితో సిపిఐ నేతలు విలేఖరి వీరేశం ఇంటికి వెళ్లి అతని తండ్రి చిలివేరు నరసింహ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. వారి వెంట ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి, రుద్ర రాములు, మోగదాల సత్తయ్య, పందుల యాదగిరి, వీరమల్ల యాదయ్య, వీరమల్ల కేశవులు, ముత్యాల అంజయ్య, చిలువేరు నరసింహ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రావణమాస మొదటి శుక్రవారం ప్రత్యేక పూజలకు పోటెత్తిన మహిళలు



**కోదాడ టౌన్, జులై 25 (ప్రజాజ్యోతి):** శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో గల జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో గోవిందమాంబ, సరస్వతీ, శివ పార్వతి అమ్మవార్లకు చీర, సారె ఒడి బియ్యం కార్యక్రమాలను మహిళా భక్తులు రామిశెట్టి కృష్ణవేణి, రావూరి భవానిల ఆధ్వర్యంలో కనుల పండువగ నిర్వహించారు. అమ్మవార్లను తీరొక్క పూలతో అందంగా అలంకరించి భక్తులు పల్లకి సేవను అత్యంత వైభవోపేతంగా జరిపారు. అమ్మవార్ల కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు జూకురి అంజయ్య, హనుమంతరావు, సెక్రటరీ తిరుపతయ్య, రామిశెట్టి కృష్ణవేణి, రావూరి భవాని,విజయ, మాధవి, శిరీష, ఉదయలక్ష్మి, సుభాషిని, శారద,శ్రీదేవి,రంగమ్మ,పద్మా, లక్ష్మి, కృష్ణమూర్తి, బ్యాటరీ చారి, పుల్లారావు, బి ఎల్ ఎన్ రెడ్డి, మట్టయ్య, ఆలయ అర్చకులు వెంకటకృష్ణ, విశాల్, మిత్రా, రమేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత 10వ జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలి

**నల్గొండ జులై 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):** బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో మేమెంతో మాకాంతా వాటా దక్కాలని, దేశవ్యాప్తంగా తక్షణమే బిసి కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7వ తేదీన గోవా రాష్ట్రంలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన అఖిల భారత 10వ జాతీయ ఓబిసి మహాసభను విజయవంతం చేయాలని బిసి యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు దీనికి సంబంధించిన కరపత్రాలు, గోడపత్రికలను శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో బీసీ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు బీసీ యువజన సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు నేడు నల్గొండ జిల్లా కేంద్రంలో జాతీయ ఓబీసీ 10వ మహాసభ గోడపత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించడం జరిగిందన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ గారికి పంపించిన ఆర్డినెన్స్ ను గవర్నర్ బీసీలపై సానుకూల దృక్పథం తో నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కేంద్రప్రభుత్వం బీసీ ఆర్డినెన్స్ బిల్లు ఆమోదం పొందిన తక్షణమే



పార్లమెంట్లో ప్రవేశపెట్టి 9 వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశ జనాభాలో 60 శాతంకు పైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేకపోవడంతో విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం దక్కక శాసించే స్థాయిలో ఉన్న బీసీలు యాచించే స్థాయికి దిగజారారన్నారు. తక్షణమే దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించి బీసీల జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు విశ్వనాధుల శివకుమార్, బీసీ యువజన సంఘం నాయకులు జిల్లేపల్లి సాయి, చింతకాయల మురళి, వినయ్, చైతన్య, బి.రాజు, అనిల్ కుమార్, కె. సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాతా,శిశు సంరక్షణలో అంగన్వాడీల పాత్ర కీలకం...!

### - అంగన్వాడీలలో లబ్ధిదారుల నమోదు పెంచాలి - జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి

**మిర్యాలగూడ, జులై 25,(ప్రజాజ్యోతి):** మాతా, శిశు సంరక్షణలో అంగన్వాడీల పాత్ర కీలకమని, అంగన్వాడి కేంద్రాలలో లబ్ధిదారుల నమోదు సంఖ్య పెంచాలని జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని వాసవి భవనం లో సిడిపిఓ రేఖల మమత ఆధ్వర్యంలో మిర్యాలగూడ (యు) ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ కు నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్రాలలో ప్రతినెల పిల్లల యొక్క ఖచ్చితమైన బరువులను గుర్తించి, ఎస్ ఏ ఎమ్, ఎమ్ ఏ ఐ పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందించాలన్నారు. పౌష్టికాహారం పై తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో జరిగే బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. సిడిపిఓ మమత మాట్లాడుతూ నెలవారి అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించవలసిన కార్యక్రమాలపై



వివరించారు. పోషణ్ అభియాన్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ పోషణ్ ట్రాకర్ యాప్ ఉపయోగించే విధానం,సాంకేతిక లోపాలు, సందేహాలపై వివరించారు. మాత శిశు సంరక్షణలో అంగన్వాడీల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాధిక నాగమణి, లీలాకుమారి, పద్మ,వాణి,హేమాదేవి, మహమ్మద్ నజీమా బేగం, బిసిఓ కవిత, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -డిప్యూటీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి శిరీష

**మునగాల జులై 25 (ప్రజా జ్యోతి):** మునగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ సీఈవో, మునగాల మండల ప్రత్యేక అధికారి శిరీష మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటైజేషన్, హెల్త్ ,గురించి జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు రాకుండా స్ప్రే, వీధులలో బ్లీచింగ్ చేయించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కార్యద ర్శులకు తెలియజేశారు. అదేవిధంగా వనమహోత్సవంలో భాగంగా గ్రామాలకు కేటాయించిన టార్గెట్లను పూర్తిచేయాలని ఫీల్డ్



అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీవో శైలజ ,ఎంపీఓ నరేష్ ,అన్ని గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కుక్కర్లు, గ్యాస్ పొయ్యిలు అందజేయాలంటూ వినతి

**మిర్యాలగూడ,జులై25,(ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు పప్పు కుక్కర్లు, వంట గ్యాస్ పొయ్యిలు ఇవ్వాలని కోరుతూ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత లకు వినతిపత్రం అందజేశారు .అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి బొందు పార్వతి,జిల్లా కమిటి సభ్యురాలు ఇంద్రపల్లి సైదమ్మ,నాయకులు సిహెచ్ రామాంజమ్మ, రఫీదాబేగం,సంధ్య, స్వరాజ్యం,రజితలు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపేవారు తస్మాత్ జాగ్రత్త

### - డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష

### - పలువురికి జరిమానా - కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్



**కోదాడ టౌన్, జూలై 25( ప్రజా జ్యోతి):** మద్యం సేవించి వాహనాలు నడిపితే కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు గురువారం రాత్రి కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ నలుగురు పట్టుబడినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. పట్టుబడిన వారిని శుక్రవారం కోర్టులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ ముందు హాజరపరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన మరో ముగ్గురికి రూ.6000/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు..మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికిచలానాలు విధించడంతో పాటు కోర్టులోహాజ రుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించాలి

### డిఇవో బిక్షపతి

**వేములపల్లి జూలై 26 ప్రజా జ్యోతి :**



ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని నల్గొండ డీఈవో బిక్షపతి ఆకాంక్షించారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ను, కుక్కడం గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, హాస్టల్ ను అకస్మిక తనిఖీ చేశారు. వంట గదులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు ఇష్టంగా చదివి మంచి ఫలితాలను సాధించాలని కోరారు. మధ్యాహ్న భోజన నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## వరద ముప్పును అధిగమించేందుకు ముందస్తు చర్యలు

### -మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి



**హుజూర్ నగర్ జూలై 25 (ప్రజా జ్యోతి)** రానున్న వర్షాకాలంలో వరద ముప్పున అధిగమించేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నామని హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.పురపాలక సంఘ 100 రోజుల ప్రణాళిక లో భాగముగా శుక్రవారం పట్టణంలోని ఒకటో వార్డ్ దద్దనాల చెరువు నందు ఎన్ఎస్పి కెనాల్ ద్వారా వచ్చే పంట కాలువను జెసిబి సహాయంతో పూడిక తీయటం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో వరద వలన కలిగిన ముప్పును మరో మారు తలెత్తకుండా ప్రస్తుత ఉన్న వర్షాభావ దృష్ట్యా ముందస్తుగా పూడిక తీయడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమములో శానిటరీ ఇన్స్ పెక్టర్ అశోక్ వార్డు ఆఫీసర్లు పురపాలక సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మండల విద్యాధికారికి ఉపాధ్యాయులు ఘన సన్మానం

**- జిల్లాలో కోదాడ మండలం ప్రథమ స్థానం - బడిబాట సక్సెస్,1260 ఎన్రోల్మెంట్**

**- రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గారిచే సలీం షరీఫ్ కు ఘన సన్మానం**

**కోదాడ టౌన్, జూలై 25( ప్రజా జ్యోతి):**
శుక్రవారం నాడు పిఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ ను ఘనంగా సన్మానించినారు.. 2025 26 విద్యా సంవత్సరంనకు గాను బడిబాట న్యూ ఎన్రోల్మెంట్ 1260 సూర్యాపేట జిల్లాలో కోదాడ మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపినందుకుగాను గురువారం నాడు ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాల రివ్యూ సమావేశం నందు రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి యోగితా రాణా గారు, విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్ గారు ఘనంగా అభినందనలతో సన్మానించడం జరిగింది. సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఎంఈఓ సలీం షరీఫ్ గారికి సన్మాన కార్యక్రమం ఉపాధ్యాయులు ఏర్పాటు చేసినారు పుష్పగుచ్చం, శాలువా, మెమెంటోలతో కోదాడ మండలానికి తెచ్చిన ఘన కీర్తి కి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేసినారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎండీ సలీం షరీఫ్ గారు స్పందిస్తూ మండలంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అకుంఠిత దీక్షతో బడిబాట



కార్యక్రమాన్ని ఇంటింటికి గ్రామ గ్రామాన నిర్వహించినందు వలన అడ్మిషన్లు పెరిగినాయని ఈ గౌరవం సత్కారం అందరి సమిష్టి కృషి అని తెలిపినారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన (లిప్) లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం, అభ్యసనా అభివృద్ధి కార్యక్రమాన్ని అదే పద్ధతిలో నిర్వహించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపటానికి కృషి చేయాలని కోరారు. మండలంలోని ప్రతి పాఠశాల యందు ఉపాధ్యాయులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని సమిష్టి కృషి ద్వారా నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకి అవగాహన కల్పించాలి

**-పదవ తరగతి భవిష్యత్ కి మొదటి మెట్టు**

**-విద్యార్థులు తెలుగు భాష లో పట్టు సాధించాలి**

**-భూ భారతి అర్జీలను క్షేత్ర స్థాయి లో పరిశీలన ద్వారా పరిష్కరించాలి**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**మునగాల జూలై 25 (ప్రజా జ్యోతి):**
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రం లోని పి హెచ్ సి ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆస్పత్రి లో వైద్య సేవలు తీసుకుంటున్న నేపాలు నుండి వలస వచ్చిన భవాని దేవి, మునగాల వాసి వెంకట్రాములు తో మాట్లాడి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.టి హబ్, ఫార్మసి స్టోర్, లేబర్ రూమ్ పరిశీలించారు. ఎ యన్ ఎం,ఆశ కార్యకర్తలు సీజనల్ వ్యాధులపై అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసూతి సేవలు పెంచేలా వైద్యాధికారులు కృషి చేయాలని అన్నారు..డెంగ్యూ సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకి అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్యం పనులు చేస్తూ పరిశుభ్రత పాటించాలని డెంగ్యూ వ్యాధి గుర్తిస్తే వారి ఆవాసం నుండి 100 మీటర్ల పరిధిలో శానిటేషన్ చేపించటం జరుగుతుందని తెలిపారు.వనమహోత్స వం లో భాగంగా మునగ మొక్కని నాటి సర్వ రోగ నివారణి మునగ చెట్టు అని మునగ యొక్క లాభాలు తెలిసేలా ఆ చెట్టు వద్ద బోర్డు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ఐరన్ లోపం ఉన్న మహిళలకి మునగ చాలా ఉపయోగం అని తెలిపారు. పదవతరగతి ఫలితాలు భవిష్యత్ ని నిర్ణయించే మొదటి అడుగు అని బోర్డు పరీక్షలు అంటే భయపడకుండా బాగా చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.శుక్రవారం మునగాల మండల కేంద్రం లోని జడ్పీ హెచ్ ఎస్ పదవ తరగతి లో జరుగుతున్న తెలుగు సబ్జెక్ట్ ని విద్యార్థులచే చదివిపించారు అలాగే తెలుగు పదాలు చెప్పి విద్యార్థులతో రాపించారు.మాతృ భాష అయిన తెలుగు భాషపై విద్యార్థులు పట్టు సాధించాలని అలాగే బేసిక్ మ్యాథ్స్ కుడా చేసేలా విద్యార్థులను తయారు చేయాలని ఉపాధ్యాయులకి తెలిపారు. పదవ తరగతిలోనే ఇంటర్ ఎంపీసి చదవాల, బై పి సి చదవాలా, ఇంకా ఏమైనా చదవాలా అని నిర్ణయించుకొని దానికి అనుగుణంగా ఇప్పటినుండే చదవాలని తెలిపారు.విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ బాగా ప్రాక్టీస్ చేయాలని బాగా ప్రాక్టీస్ చేస్తే పర్ఫెక్ట్ గా సబ్జెక్టు పై అవగాహన ఏర్పడుతుందని అన్నారు.విద్యార్థులకి ప్రాక్టీస్ చేసేందుకు నోట్ బుక్స్, పెన్నులు ఇచ్చారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటినారు. భూ భారతి అర్జీలను జిల్లా కలెక్టర్ మునగాల తహసీల్దార్



కార్యాలయంలో పరిశీలించి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీలు పరిష్కరణ కొరకు గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి లో పరిశీలించెందుకు రెండు బృందాలు ఏర్పాటు చేసి వేగవంతంగా పరిష్కరించాలని అంతకుముందు అర్జీల వారీగా రికార్డులు జతపర్చాలని తెలిపారు.విద్య సంవత్సరం ప్రారంభం అయినందున సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని తెలిపారు.రెసిడెన్సీ సర్టిఫికెట్ కొరకు ధరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన నేలమర్రి వాసి విద్యార్థి రాహుల్ కి నోట్ బుక్ ఇచ్చారు.జిల్లాలో యూరియా, డి ఎ పి కొరత లేదని సరిపోను నిల్వలు ఉన్నాయని,ఈ వారంలోపు ఇంకా దిగుమతి అవుతుందని యూరియా ఎం ఆర్ పి ధర కే కొనుగోలు చేయాలని రైతులకి సూచించారు. వ్యవసాయ అధికారులు నానో యూరియా పట్ల రైతులకి అవగాహన కల్పిస్తే సాగు ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ అన్నారు.మునగాల మండలంలో 5700 ఎకరాలు లో ప్రత్తి, 760 ఎకరాలులో వరి సాగు చేసారని ఇప్పటికే మొదటి విడత కింద అందరికి యూరియా పంపిణి చేశామని ఇంకా మండలంలో 5200 యూరియా సంచులు ఉన్నాయని ఈ స్టాక్ ఇంకా 20 రోజులకి సరిపోతుందని ఇంకో నాలుగు ఐదు రోజులలో మార్కుఫెడ్ నుండి లోడ్లు వస్తాయని మండల వ్యవసాయ అధికారి కలెక్టర్ కి వివరించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ రామకృష్ణ రెడ్డి, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, మెడికల్ అధికారి రవీందర్,వ్యవసాయ అధికారి రాజు,ఎం ఈ ఓ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ లు రామారావు, మంజుల, కార్యదర్శి,ఉపాధ్యాయులు విద్యా భవాని, అధికారులు,ఏ ఎన్ ఎం లు,ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాలు జాగ్రత్తగా నడపాలి

**నాంపల్లి మండల ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు వెల్లడి**



నాంపల్లి, జులై ,25(ప్రజా జ్యోతి):మండలంలో గత మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఏదైనా అత్యవసర సమయంలో తప్ప బయటకి వెళ్లరాదని, వర్షం కారణంగా రోడ్లన్నీ తడిసి ఉండడం వలన వాహనాలు జాగ్రత్తగా నడపాలి. లేనిచో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ముఖ్యంగా పిల్లలు వాహనాలు నడపొద్దని అన్నారు. చెట్ల కింద ,పాత భవనాల కింద కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలో ఉండరాదన్నారు. అలాగే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్త తీసుకోవాలని, ట్రాన్స్ఫార్మర్లు, స్తంభాలు ముట్టుకోరాదని అన్నారు. అత్యవసర సమయ పరిస్థితిలో డయల్ 100కు ఫోన్ చేయాలని తెలిపారు.

# పాముకుంట గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే



**రాజాపేట జూలై 25 (ప్రజా జ్యోతి)**
రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సర్వేలో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ సంస్థలు అయిన గ్రామపంచాయతీ కార్యాలయము, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, తడి ,పొడి చెత్త నిర్వహణ మరియు పారిశుద్ధ అలవాట్ల పై సర్వే చేయడం జరిగింది. గ్రామంలోని స్వచ్ఛభారత్ లబ్దిదారుల గృహాలను సందర్శించి వారి యొక్క మరుగుదొడ్ల వినియోగము, గృహాలకు సంబం ధించిన తడి చెత్త ,పొడి చెత్త మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్వహణ సంబంధించిన ప్రశ్నావళికి సంబంధించి సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో జుబేదా బేగమ్ సర్వే నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగవేని ,పంచాయతీ కార్యదర్శులు ఆంజనేయులు, లక్ష్మణ్, మౌనిక,చక్రదారి జిల్లా ఎస్ బీఎం కోఆర్డినేటర్స్ నాగబాబు, టీఏలు శ్రీకాంత్,సాగర్ గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# లోటస్ టెంపుల్లో ఉచిత కుంకుమార్చన, వరలక్ష్మి వ్రత పూజలు

**యాదగిరి గుట్ట, జూలై 25 (ప్రజా జ్యోతి)**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి చెంతన ఉన్న మహిమాన్విత శ్రీ మణిదీపేశ్వరి పరాశక్తి పీఠం లోటస్ టెంపుల్ లో శ్రావణమాసంలో ఉచిత కుంకుమార్చనలు, సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం కరపత్రాన్ని ఆవిష్కరించి పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. శ్రావణమా సంలోని ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటలకు సామూహిక కుంకుమార్చన ఉచితంగా నిర్వహించబడుతుందని నాలుగవ శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. మహిళా భక్తుల అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. వరలక్ష్మి వ్రత పూజలో పాల్గొనే మహిళా భక్తులు ప్లేటు, కలశము, చెంబు,పూలు, పండ్లు, తమలపాకులు వెంట తీసుకొని రావాలని వివరించారు. శాశ్వత గౌరవాధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి బెజగం వెంకట నరసయ్య, కోశాధికారి బచ్చు చంద్రేశ్వర్, సహాయ కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బెజగం శివకుమార్, కార్యదర్శి ఉప్పల రమేష్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కోర్టుల్లో సిబ్బంది కొరతను తీరుస్తా ..

### -సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద

**హుజూర్ నగర్, జులై 25 (ప్రజాజ్యోతి):**
హుజూర్ నగర్ న్యాయస్థానాలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నట్లుగా గుర్తించానని, నూతన సిబ్బందిని కేటాయించి ఆ సమస్యను త్వరలోనే తీరుస్తానని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఆమె హుజూర్ నగర్ కు వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘన స్వాగతం పలికి తదుపరి నిర్వహించిన పరిచయ కార్యక్రమ సభలో ఆమె మాట్లాడుతూ న్యాయస్థానాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. సింగిల్ కోర్టు గా ఉన్న హుజూర్ నగర్ ను 6 కోర్టుల హుజూర్ నగర్ గా మార్చిన ఘనత బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాంరెడ్డి కే దక్కిందన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు తమ తమ వృత్తులలో పనిచేసి మానసికంగా అలసిపోతుంటారని అలాగే మానసిక ఒత్తిడికి గురువుతారని అందువల్ల మానసిక శారీరక ఉల్లాసానికి న్యాయస్థానాల ప్రాంగణంలో ఇండోర్ ఆటలు ఆడటానికి క్రీడా స్థలిని ఏర్పాటు చేసుకోవాలని ఆమె న్యాయవాదులకు సూచించారు. న్యాయమూర్తిగా తను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పనిచేశానని తనకు తన వృత్తి తృప్తిని కలిగించిందన్నారు. అంతకుముందు ఆమెను న్యాయవాదులు గజమాల, శాలువా బొకేలతో ఘనంగా



సత్కరించారు. అనంతరం ఆమె కోర్టును కూలంకుశంగా పరిశీలించారు. రామస్వామి గుట్ట వద్ద న్యాయస్థానాలకు నూతనంగా కేటాయించిన స్థలాన్ని ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, జక్కుల నాగేశ్వరరావు, నారపురాజు శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, రవికుమార్, అడిషనల్ పి పి బొబ్బకోటిరెడ్డి, ఏజీపీలు రేణుకాదేవి, సురేష్ కుమార్, పోలీస్, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేత మెగా క్లస్టర్ మంజూరు చేయాలి

### టెక్స్టైల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హ్యాండ్లూమ్ కమిషనర్ శైలజ రామయ్యకు వినతి

### టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్

**భూదాన్ పోచంపల్లి, జులై 25 (ప్రజాజ్యోతి)**
పోచంపల్లి చేనేత టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్ సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని చేనేత భవనంలో టెక్స్టైల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హ్యాండ్లూమ్ కమిషనర్ శైలజ రామయ్యను మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా భూదాన్ పోచంపల్లి పరిసర ప్రాంతాల్లో పోచంపల్లి ఇక్కత్ అభివృద్ధి కొరకు పలు కీలకమైన అంశాలపై చర్చించారు. పోచంపల్లి చేనేత పరిశ్రమ అభివృద్ధి కొరకు ఈ ప్రాంతానికి ఒక చేనేత మెగా క్లస్టర్ ని మంజూరు చేయించి ఈ పోచంపల్లి ఇక్కత్ వ్యవస్థ మొత్తాన్ని అభివృద్ధి చేయుట కొరకు కృషి చేయాల్సిందిగా చేనేతలు కోరారు. అలాగే పోచంపల్లి ఇక్కత్ ఏదైతే ప్రింటింగ్ అవుతుందో ఎన్ఫోర్స్మెంట్ ఆక్ట్ ని బలోపేతం చేసి ఎన్ఫోర్స్మెంటుకు పూర్తి అధికారాలు ఫండ్స్ చేకూర్చి ఇక్కత్ ప్రింటింగ్ ని అరికట్టుటకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని విన్నవించారు. పోచంపల్లికి మెగా క్లస్టర్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చి అదేవిధంగా ఇక్కత్ ప్రింటింగ్ అరికట్టుట కొరకై రాష్ట్ర ప్రభుత్వం తరఫున తమ వంతు కృషి చేస్తూనే కేంద్ర




ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రింటింగ్ వ్యవస్థను అరికట్టకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు సంఘ కార్యదర్శి ముసుగుర్ నరసింహ ఉపాధ్యక్షులు ఈపూరు ముత్యాలు కుడికాల రామనరసింహ కోశాధికారి మంగళంపల్లి రమేష్ సహాయ కార్యదర్శి గంజి బాలరాజు కొండగట్ల శంకరయ్య సీత కృష్ణ వేముల నరేష్ కడవేరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగల అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

అదేవిధంగా 2025 జూన్ 22న హలియా బస్ స్టాండ్ వద్ద ఓ వ్యక్తి తన %జదీ% యూనికార్న్ బైకును పార్క్ చేసి వెళ్లగా,అదే సమయంలో గుర్తుతెలియని వ్యక్తి అట్టి బైక్ ను దొంగిలించిన విషయంలో తాను హాలియా పోలీస్ స్టేషన్ లో నందు ఫిర్యాదు చేయగా,ఈపిర్యాదుపై కేసు నమోదు చేసి,విచారణలో భాగంగా శుక్రవారం ఎస్ఐ హాలియ వారి సిబ్బంది కలిసి 2025 జూలై 25న అనుముల గ్రామ శివారులో ద్వారకాపురి కమాన్ వద్ద అనుమానాస్పదంగా సరైన వాహన పాత్రలు లేకుండా తిరుగుతున్న దేవనబోయిన శ్రీను ,వేముల నాగరాజు వీరి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా పైన తెల్పిన బైక్ దొంగతనంతో పాటు మరో రెండు బైక్ లు హాలియా, మిర్యాలగూడ పట్టణం, మాచర్ల,గుంటూరు, రెంటచింతల, కారంపూడి ప్రాంతాల్లోని పార్క్ చేసిన బైకులను లక్ష్యంగా చేసుకుని నకిలి తాళం చెవిలను ఉపయోగించి దొంగతనాలు చేసినట్టు ఒప్పుకున్నారు.దీంతో వారి నుండి 4 బైక్ లను స్వాధీనపరుచుకొని వారిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచి, జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించారు.ఇది ఇలా ఉంటే దేవనబోయిన శ్రీను నిందితుడు గతంలో ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్రాలలో (06) బైక్ దొంతనం కేసులు నమోదైనవి.నిందితుల నుంచి 4 బైక్ లను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులను ఛేదించడంలో మిర్యాలగూడ, డియస్పీ,కె.రాజశేఖర్ రాజు, హలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.సతీష్ రెడ్డి,హలియా ఎస్ఐ బి. సాయి ప్రశాంత్, సిబ్బంది కానిస్టేబుళ్లు సురేష్, హరి ప్రసాద్, రమేశ్ గౌడ్,శ్రవణ్,శివరాజ్, సుభాష్,రైటర్ కృష్ణ లను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించి వారికి నగదు బహుమతి అందజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం

**నేరేడుచర్ల జులై 25 (ప్రజా జ్యోతి)**




నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు మరియు అవసరమైనవారికి శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బంగారు స్వాతి, హాస్పటల్ మేనేజ్మెంట్ బృందం చారి, క్లబ్ సభ్యులు తక్కెళ్ళ నాగార్జున, బాల వెంకటేశ్వర్లు, గంధం సావయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత మహిళ అదృశ్యం

**మిర్యాలగూడ రూరల్, జులై 25,(ప్రజాజ్యోతి):**



మండలంలోని తక్కెళ్ళపాడ్ గ్రామానికి చెందిన పొట్టేపాక శైలజ (35) ఈనెల 21 నుండి అదృశ్యమైనట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య శుక్రవారం తెలిపారు.శైలజ రాత్రి 10:00గంటల సమయం లో తన కుటుంబ సభ్యులతో పాటు భోజనం చేసి ఇంట్లో నిద్రపోయినదని, కానీ, అదే రోజు రాత్రి ఎవరికి ఏమి చెప్పకుండా ఎటో వెళ్ళి పోయి తిరిగి ఇంటికి రాకుండా ఎటో తప్పిపోయినదన్నారు. అప్పటి నుండి తప్పిపోయిన శైలజ గురించి చుట్టుప్రక్కల ప్రదేశాలు,బంధువుల వద్ద వెతికి వచ్చినా,ఆమె జాడ తెలియక పోవడం తో కుమారుడు వేణు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు . సదరు మహిళ ఎత్తు సుమారు 5’4, చామన ఛాయ రంగు తో పాటు చీర ధరించి వున్నట్లు తెలిపారు.ఆమె గురించి ఆచూకీ తెలిసిన వారు ఎస్ ఐ 8712670189, మిర్యాలగూడ రూరల్ సి ఐ 87126715151 లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపుకు పార్టీలకతీతంగా బీసీ ఎంపీలందరూ కృషి చేయాలి...!

### - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్

**మిర్యాలగూడ, జులై 25,(ప్రజాజ్యోతి):**



42 శాతం రిజర్వేషన్ల అమలకు ముస్లిం రిజర్వేషన్లు అడ్డంకి అనడం ఏమాత్రం సరి కాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలైనమధ్యప్రదేశ్,గుజరాత్,మహారాష్ట్ర బీహార్ వంటి రాష్ట్రాల్లో 29 ముస్లిం వర్గాల వారికి బీసీ కేటగిరికింద రిజర్వేషన్లుపొందుతున్నార న్నారు. 1979లో మండల్ కమిషన్ 29 వెనుకబడిన ముస్లిం కులాలను బీసీ కులాల్లో చేర్చిందని దాని ప్రకారమే వారు బీసీలుగా రిజర్వేషన్లు పొందుతు న్నారని పేర్కొన్నారు. గతంలోతమిళనాడుముఖ్యమంత్రి జయలలిత వారి రాష్ట్రంలో 69 శాతం రిజర్వేషన్లు పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారన్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్

**హాలియా,జూలై25(ప్రజా జ్యోతి) :**



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ సూచించారు. శుక్రవారం అనుముల మండల పరిధిలోని 14 వ మైలు ( అలీ నగర్) వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువ ను పరిశీలించి పరిసర ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎడమ కాలువ ఉదృతి అధికంగా ప్రవహిస్తున్న కారణంగా చేపలు వేటకు బట్టలు ఉతుకుటకు కాలువలో ఈదుటకు గాని వెళ్లరాదని చెప్పారు.పరిసర ప్రాంత ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని లేదా సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా పోలీస్ అధికారులు సిబ్బంది అందుబాటులో ఉంటూ పిర్యాదులకు తక్షణమే స్పందించాలని కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట మిర్యాలగూడ డి.ఎస్.పి.కే. రాజశేఖర్ రాజు,సిఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి,ఎస్ ఐ బండి.సాయి ప్రశాంత్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.